క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి : పట్టణంలోని వినాయక చౌరస్తా నుంచి ఎస్ఎల్ఎన్ఎస్ డిగ్రీ కళాశాల వరకు శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ పట్టణ ఏఈ సాయికృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త ఎల్టీ లైన్ వేయడంతో పాటు డీటీఆర్‌ల మార్పు వలన ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వినాయక చౌరస్తా, పాత బస్టాండ్, శృతినగర్, సంతోష్‌నగర్, పెంటాజీనగర్, ఠాగూర్‌రోడ్, గంజ్, ఆర్బీనగర్, సంజీవనగర్, హన్మాన్‌వాడ ఏరియాలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

మెరుగైన వైద్యం అందించాలి

భువనగిరి : జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రోగులకు మెరుగైన సేలందించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ అన్నారు. గురువారం ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న సేవలపై సర్వే చేశారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కోశాధికారి నాగమణి, జిల్లా కమిటీ సభ్యులు మాయ రాణి, పట్టణ కమిటీ సభ్యులు గంధమల్ల బాలమణి, కొత్త లలిత పాల్గొన్నారు.

పోచమ్మతల్లికి తొలి బోనం


బోనం తీసుకుని వస్తున్న కుమ్మరి కులస్తులు

భువనగిరి : పట్టణంలోని కోట పోచమ్మ దేవాలయంలో గురువారం కుమ్మరి కులస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి తొలిబోనం సమర్పించారు. కార్యక్రమంలో శాలివాహన కులస్తులు తాడూరు చంద్రయ్య, కిష్టయ్య, బిక్షపతి, చిన్నగారి కృష్ణ, బీజేపీ పట్టణ కమిటి అధ్యక్షులు బలరాం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దశరథ, సుర్వి శ్రీనివాస్, శ్రీశైలం, రాజ్‌కుమార్, కిరణ్ పాల్గొన్నారు.

సాగునీరు విడుదల చేయాలి

భూదాన్‌పోచంపల్లి : పిలాయిపల్లి కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేయాలని సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. గురువారం పట్టణకేంద్రంలో జరిగిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పిలాయిపల్లి కాలువ మరమ్మతులను పూర్తి చేసి వెంటనే సాగు నీరందించాలన్నారు. పత్తి భిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల కార్యదర్శి కోట రాంచంద్రారెడ్డి, మాజీ డివిజన్ కార్యదర్శి గూడురు అంజిరెడ్డి, మంచాల మధు, ప్రసాదం విష్ణు, బుచ్చిరెడ్డి, అందెల జ్యోతి, నోముల కృష్ణారెడ్డి, నెల్లికంటి జంగయ్య, భిక్షపతి పాల్గొన్నారు.

అక్రమంగా పశువులను తరలిస్తున్న లారీ పట్టివేత

చౌటుప్పల్ రూరల్: అక్రమంగా పశువులను తరలిస్తున్న లారీని చౌటుప్పల్ పోలీసులు గురువారం పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం సంతలో పశువులను కొనుగోలు చేసి లారీలో తరలిస్తుండగా.. చౌటుప్పల్ మండలం ఖైతాపురం గ్రామ స్టేజీ వద్ద పోలీసులు లారీని ఆపి తనిఖీ చేయగా.. అందులో 43 ఎద్దులు, 2 ఆవులు ఉన్నట్లు గుర్తించారు. నల్లగొండ జిల్లా మునుగోడు మండలం ఇప్పర్తి గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ సంపంగి కృష్ణను విచారించగా.. హైదరాబాద్‌లోని కబేళాకు పశువులను తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కృష్ణమల్ సూరజ తెలిపారు. లారీని సీజ్ చేసి పట్టుకున్న పశువులను గోశాలకు తరలించినట్లు వెల్లడించారు.

సమ్మెను జయప్రదం చేయాలి

వలిగొండ : జూలై 9న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపెల్లి సురేందర్ అన్నారు. గురువారం మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులకు సమ్మె నోటీసులు అందజేశారు. కార్యక్రమంలో కొండే నరసింహ, ల్లమయ్య, మధు, లింగస్వామి, స్వామి, లలిత, రేణుక, శ్రీను, సత్తయ్య, రాములు, అంజయ్య పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. గురువార హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గురువారం యాదగిరిగుట్ట పట్టణంలోని కొబ్బరికాయల హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో కొబ్బరి కాయల యాజమాన్యానికి జూలై 9 నిర్వహించనున్న సమ్మెకు సంబంధించిన నోటీసును అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు బబ్బూరి పోశెట్టి, కొబ్బరి కాయల హమాలీ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు చుక్కలు కృష్ణ, బండ శ్రీశైలం, నాయకులు నగేష్, వెంకట్, మధు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై టీపీయూఎస్ పోరాటం

రామన్నపేట : ఉపాధ్యాయుల సమస్యలపై తపస్ నిరంతర పోరాటం చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర అదనపు కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య అన్నారు. గురువారం మండలంలోని పలు పాఠశాలల్లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.సీనారెడ్డి, కొత్త శ్రీనివాస్, పెద్దిరెడ్డి శంకర్ రెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు జి.వెంకటేశ్వర్లు, జె.నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

మత్తుకు బానిసైతే భవిష్యత్ నాశనం

● ఏసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి

చౌటుప్పల్ : మత్తు పదార్థాలకు బానిసైతే భవిష్యత్ నాశనమవుతుందని ఏసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పాఠశాలల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత గంజాయి, డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ మన్మథకుమార్, ఎస్ఐ యాదగిరి, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

యాదగిరిగుట్ట : మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమవుతుందని, మాదకద్రవ్యాల నివారణకు కృషి చేయాలని యాదగిరిగుట్ట రూరల్ సీఐ శంకర్‌గౌడ్ అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవాన్ని గురువారం యాదగిరిగుట్టలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వెంకటేశ్వర్లు, ఎస్సై ఉదయ్ కిరణ్, సాయిరాం, శ్రావని పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ తక్యూద్దీన్ మాట్లాడుతూ డ్రగ్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంబటి శోభారాణి, మహేష్, సతీష్, రోజా,రమణి, సునిత, నవీన్, చంద్రారెడ్డి, మధు, రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

మోటకొండూర్: : విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా మంచి ఉండాలని ఏఎస్సై మల్లేష్ అన్నారు. గురువారం మండలంలోని చందేపల్లి గ్రామంలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌లో అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేఖ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ మధు, జాన్‌రెడ్డి, ఎస్పీఓ నారాయణ పాల్గొన్నారు.


చౌటుప్పల్ : విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఏసీపీ మధుసూదన్ రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ఎస్ఐ భాస్కర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐ నరేశ్, ఏఎస్ఐ సైదిరెడ్డి హెడ్ కానిస్టేబుల్ శ్రీను, కానిస్టేబల్స్ శ్రీను, జగన్, శశాంక్, శివప్రసాద్, భాస్కర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గ్యార సందీప్, జహంగీర్, సుల్తానా, గోపాల్ పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు గురువారం మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జి.రాము, పీసీలు సంజీవరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేఖ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సంతోష్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు నర్సిహ రెడ్డి, ఉపాధ్యాయులు నరేష్,యాదగిరి, లక్ష్మణ్ , నరేదర్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేక, అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్ఐలు పి.మల్లయ్య, శివకృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంఏ మజీద్, నర్సింహారావు, అశోక్‌కుమార్, న్యాయవాదులు జినుకల ప్రభాకర్, నకిరేకంటి మొగులయ్య, జగతయ్య, బి.డేవిడ్, ఎం.వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.


భూదాన్‌పోచంపల్లి : స్థానిక ప్రజలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్ఐ భాస్కర్‌రెడ్డి

చెడు వ్యసనాలకు బానిస కావొద్దు

మోత్కూరు : విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు బానిస కావొద్దని ఇన్‌స్పెక్టర్ సి.వెంకటేశ్వర్లు అన్నారు. మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ నిర్వహించారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ పి.విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రొబెషనరీ ఎస్ఐ నోయల్ రాజ్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్రతినిధి కురుమేటి యాదగిరి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నర్సింహ రెడ్డి, లెక్చరర్లు వై.నర్సిరెడ్డి, పరశురాములు, లింగస్వామి, వెంకట్‌రెడ్డి, సుజాత, నర్సింహ, భాగ్యలక్ష్మి, మంజుల పాల్గొన్నారు.


యాదగిరిగుట్ట : విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేస్తున్న రూరల్ సీఐ, ఎస్సై


మోత్కూరు : అవగాహన ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, పోలీసులు


రామన్నపేట : విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సీఐ వెంకటేశ్వర్లు

రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

వలిగొండ : రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని ఏడీఏ నీలిమ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎరువులు, విత్తనాల దుకాణాల్లో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుకాణాల యజమానులు నకిలీ విత్తనాలు విక్రయిస్తే రైతులకు సరైన దిగుబడి రాక నష్టపోతారన్నారు. రైతులు లైసెన్స్ ఉన్న దుకాణాల్లో విత్తనాలు కొనాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అంజనీదేవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

రశీదు తప్పనిసరిగా తీసుకోవాలి

మోత్కూరు : విత్తనాలు కొనుగోలు చేసిన తరువాత రైతులు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని యాదగిరిగుట్ట ఏడీఏ నిర్మల అన్నారు. గురువారం మున్సిపల్ కేంద్రంలోని ఎరువుల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని సూచించారు. కొనుగోలు చేసిన వాటి రశీదులను పంట కాలం పూర్తయ్యే వరకు రైతులు భద్రపరచుకోవాలని కోరారు. ఆమె వెంట ఏఓ నిర్మల, వద్దే మాన్ కీర్తి, సుధారాణి, శైలజ ఉన్నారు.


మోత్కూరు : ఎరువుల దుకాణంలో తనిఖీలు చేస్తున్న వ్యవసాయ అధికారులు

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని ఎరువులు, విత్తనాల దుకాణాల్లో గురువారం ఏడీఏ శాంతి నిర్మల ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. నకిలీ విత్తనాలు అమ్మితే లైసెన్సు రద్దు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ పాండురంగచారి, ఏఓలు పోచంపల్లి ఏఓ శైలజా, యాదగిరి గుట్ట ఏఓ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

నష్ట పరిహారం చెల్లించాలి


మాట్లాడుతున్న గోద శ్రీరాములు

రామన్నపేట : సాగునీటి కాలువల ఆధునీకరణలో భూములు కోల్పోయే రైతులకు పూర్తిస్థాయిలో నష్ట పరిహారం చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్ చేశారు. గురువారం రామన్నపేటలో జరిగిన పార్టీ మండల మహాసభలో ఆయన మాట్లాడారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన ధర్మారెడ్డిపల్లి కాలువ పనులను పూర్తి చేయలేకపోతున్నారని విమర్శించారు. ఊట్కూరి భగవంతం అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి యాఅల దామోదర్‌రెడ్డి, బాలగోని సత్యనారాయణ, బండి జంగమ్మ బోడ సుదర్శన్, మాణిక్యం, ఊట్కూరి నర్సింహ, ఎర్ర రమేష్, రచ్చ యాదగిరి, శివరాత్రి సమ్మయ్య, బాలగోని మల్లయ్య, గంగాపురం వెంకటయ్య ముత్తయ్య, ఊట్కూరి కృష్ణ, కళ్లెం రామచంద్రం పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

చౌటుప్పల్ : మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆర్డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధి లక్కారం గ్రామంలోని మోడల్‌స్కూల్‌ను గురువారం ఆయన తనిఖీ చేశారు. వంట గదిని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజనం వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో ఉన్న విద్యార్థినులకు అనుగుణంగా వసతులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖచ్చితంగా మెనూ పాటించాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, ఎంఈవో గురువారావు, ప్రిన్సిపల్ అంజయ్య పాల్గొన్నారు.


వంట గదిని పరిశీలిస్తున్న ఆర్డీఓ శేఖర్ రెడ్డి

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ప్రభుత్వ విప్

వలిగొండ : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం మండలంలోని దుప్పెల్లి, నరసాపురంలో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు పనులను, పలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు యాస లక్ష్మారెడ్డి, కోడితాల నరేందర్, నూతి రమేష్, తండ మంగమ్మ, జిల్లాల శేఖర్ రెడ్డి, సిద్దులు, భీసు వెంకటయ్య, నర్సయ్య, నర్సయ్య, వెంకటయ్య, నరహరి, సుధాకర్, ఏఈ లు సందీప్ రెడ్డి, కిరణ్, ఎంఈఓ కేథారీశ్వర్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని తుక్కాపురం, కూరెల్ల, పుల్లాయిగూడెం, రాఘవాపురం, లింగరాజుపల్లి, కప్రాయపల్లిలో సీసీ రోడ్లను ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ప్రారంభించారు. కప్రాయపల్లిలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను, కవిడె అంజమ్మ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్‌లను ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర రెడ్డి, తహసీల్దార్ వి. లావణ్య, ఎంపీడీఓ రాములు నాయక్, డీటీ షఫీయోద్దీన్, ఎఫ్ఎస్‌సీఎస్ వైస్ చైర్మన్ బండ పద్మ, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ, మాజీ జెడ్పీటీసీ నరేందర్ గుప్తా, డైరెక్టర్లు నోముల వెంకట్‌రెడ్డి, యాదగిరి, పాశం వినోద, యాస లక్ష్మారెడ్డి, అనంతరెడ్డి పాల్గొన్నారు.


ఆత్మకూర్ (ఎం) : సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

ఉద్యోగులు బాధ్యతగా విధులు నిర్వహించాలి

● అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

మోత్కూరు : ఉద్యోగులు బాధ్యతగా విధులు నిర్వహించాలని అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి ఏపూరి భాస్కర్‌రావు అన్నారు. మోత్కూరు మున్సిపల్ కార్యాలయంలో గురువారం వార్డు ఆఫీసర్లు, జూనియర్ అసిస్టెంట్లు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. వార్డుల సమగ్ర సమాచారం ఉండాలన్నారు. వార్డులలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్య తీసుకోవాలన్నారు. వార్డులలో రోజు విడిచి రోజు చెత్త వాహనాలు తిరుగుతూ చెత్త సేకరించాలని సూచించారు. ఇందిరమ్మ ఇంటి పనులు 45 రోజుల లోపు ప్రారంభించకుంటే రద్దు చేస్తామన్నారు. పన్నుల వసూలు, మంచి నీటి సరఫరా, పారిశుద్ధ్యం, కరెంటు సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ కె.సతీష్‌కుమార్, మేనేజర్ ప్రభాకర్, సిబ్బంది ఉన్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం

మున్సిపాలిటీలో నెలకొన్న పలు సమస్యలను పదిహేను రోజుల్లో పరిష్కరిస్తామని అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి ఏపూరి భాస్కర్ రావు అన్నారు. మున్సిపాలిటీలో వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం జరిగిన రిసోర్స్ పర్సన్‌ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వార్డులలో వార్డు ఆఫీసర్, జూనియర్ అసిస్టెంట్, మున్సిపల్ సిబ్బంది బాధ్యుల నంబర్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ కె.సతీష్‌కుమార్, మేనేజర్ ప్రభాకర్, పలువురు మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

భూదాన్‌పోచంపల్లి : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ అంజన్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని 7వ వార్డు, 12వ వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం మద్దెలమ్మదేవి దేవాలయ ఆవరణలో హరితహారంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, అర్బన్‌బ్యాంకు చైర్మన్ తడక రమేశ్, సీనియర్ అసిస్టెంట్ రాజేశ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మెరుగు శశికళ, బైరు రామాంజనేయులు, మద్దెలమ్మ దేవాలయకమిటీ చైర్మన్ సూరెపల్లి రాము, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు కడవేరు వెంకటేశం, రాజారమేశ్, స్వాతి, జ్ఞానేశ్వరీ, కసుమ వెంకటేశం, ఆటిపాములు నాగేశ్, రాము, ధనంజయ్య, వాసు, కొంగరి దేవేందర్, భోగ ధనుంజయ్య, భోగ గణేశ్, దామోదర్, రాము, తడక వెంకటేశం, రాజేందర్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

కుమారుడిని ప్రభుత్వ బడిలో చేర్పించిన ఉపాధ్యాయురాలు


ఉపాధ్యాయురాలు నాగజ్యోతిని అభినందిస్తున్న హెడ్మాస్టర్ నిర్మలజ్యోతి

బొమ్మలరామారం: బొమ్మలరామారం మండలం మర్యాల జెడ్పీహెచ్ఎస్‌లో జీవశాస్త్రం ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న నాగజ్యోతి అదే పాఠశాలలో తన కుమారుడు షయాన్ లాల్‌ను గురువారం 8వ తరగతిలో చేర్పించింది. ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యాబోధన లభిస్తుందని తన భర్త ఎస్‌కే లాల్ మదార్‌తో కలిసి తన కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినట్లు ఉపాధ్యాయురాలు నాగజ్యోతి తెలిపింది. ఆమెను హెడ్మాస్టర్ నిర్మల జ్యోతి అభినందించారు.

చెక్‌డ్యామ్ నిర్మించాలి

ఆలేరు : ఆలేరులోని ముడిగె వాగులో చెక్‌డ్యామ్‌ను నిర్మించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. గురువారం కొలనుపాక రోడ్డు మార్గంలోని ముడిగె వాగు ప్రాంతాన్ని పలువురు సీపీఎం నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఎక్బాల్, వెంకటేష్, రమేష్ వడ్డేమాన్ బాలరాజు, మతిన్, సిద్దులు, ఉపేందర్ పాల్గొన్నారు.

విద్యుత్ భద్రతా వారోత్సవాలు

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధి లింగోజిగూడెం గ్రామంలోని దివీస్ పరిశ్రమలో గురువారం విద్యుత్ భద్రతా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. విద్యుత్ భద్రతా నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. దివీస్ ఈహెచ్ఎస్ జీఎం సుబ్బారావు, ఇంజినీరింగ్ డీజీఎం రావి సురేష్, ఏజీఎం శ్రీనివాసరావు, ఈహెచ్ఎస్ ఏజీఎం సాంబశివరావు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

వలిగొండ : మండలంలోని సుంకిశాలకు చెందిన ఇంజమూరి రాజామణికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.44 వేల చెక్కును గురువారం స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చెరుకు శివయ్య, ఈతాప రాములు, మొగిలిపాక నరసింహ వీరస్వామి ఉన్నారు.

పాల సంఘాల చైర్మన్ల ఎన్నిక

వలిగొండ : మండలంలోని మొగిలిపాక గ్రామం పాల సంఘం ఎన్నికను గురువారం నిర్వహించారు. సంఘం చైర్మన్‌గా మద్ది పాండు రెడ్డి, డైరెక్టర్లుగా మర్ల లక్ష్మి, జక్క ఇంద్రారెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముద్దసాని కిరణ్ రెడ్డి, భీమనబోయిన భిక్షపతి, జక్కుల శంకరయ్య, గుండెపురి అంజయ్య, శ్రీనివాస్, రమేష్, సురేందర్, శ్రీనివాస్ రెడ్డి, మల్లయ్య పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండలంలోని వేల్పుపల్లి పాల ఉత్పత్తిదారుల సంఘం ఎన్నికను గురువారం నిర్వహించారు. చైర్మన్‌గా గుడిపాటి మధుసూదన్ రెడ్డి మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు నాయకులు, గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, చాడ భాస్కర్ రెడ్డి, అమరసింహారెడ్డి, దుప్పింగ్ నాయక్, రాజాలు, నరేందర్ పాల్గొన్నారు.

మోటకొండూర్ : మండలంలోని నాంచారిపేట పాల సంఘం ఎన్నికలను గురువారం నిర్వహించారు. పాల సంఘం చైర్మన్‌గా పైళ్ల సుదర్శన్‌రెడ్డి, డైరెక్టర్‌లుగా గంధమల్ల లింగస్వామి, పీసరి పెంటారెడ్డి, ఏనుగు శ్రీనివాస్‌రెడ్డి, సామ శ్రీనివాస్ రెడ్డి, గంధమల్ల ఇస్తారి, బచ్చె ఐలయ్య, సామ మల్లారెడ్డి, బచ్చె గణేష్, పైళ్ల దయాకర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఇనుగంటి సత్యనారాయణ, పైళ్ల విఠల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ప్రసన్న కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

తుర్కపల్లి : భూ భారతిపై నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో భూసమస్యలపై వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ దేశ్యానాయక్, ఆర్ఐలు జహంగీర్, రఘురామరావు, శ్రీనువాస్, పుండరికం, సలీమ్, చరణ్‌సింగ్ , స్వరూప, తేజ్వని, కరుణాకర్ పాల్గొన్నారు.

భక్తి భావాన్ని అలవర్చుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : ప్రతిఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలని శ్రీ జగద్గురు గీతాశ్రమ వ్యవస్థాపకుడు జ్ఞాన చైతన్యానంద స్వామిజీ అన్నారు. పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వరస్వామి దేవాలయంలో ఆధ్యాత్మిక జ్ఞాన సత్సంగం ఆధ్వర్యంలో మూడు రోజుల ఆధ్యాత్మిక జ్ఞాన యజ్ఞ సప్తాహము గురువారం ప్రారంభమైంది. కార్యక్రమంలో శ్రీ మార్కండేశ్వరస్వామి దేవాలయ అధ్యక్షుడు సీత సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి రుద్ర బాలరాజు ఆధ్యాత్మిక జ్ఞాన సత్సంగం వ్యవస్థాపక అధ్యక్షుడు రుద్ర పాండురంగ శాస్త్రి, అధ్యక్షుడు బల్ల దుర్వాసులు, గుర్రం కృష్ణ, దోర్నాల వెంకటేశ్, సకినాల నాగయ్య, తడక ఆంజనేయులు, కటకం నరహరి, మాచర్ల కష్టానంద, పుప్పాల నాగేశ్వర్, భోగ నర్సింహ, మాకం నరేందర్, రవ్వ లక్ష్మయ్య, నక్క రామచంద్రం, మహేశ్వరం ప్రసాద్, ఆడెపు బాలకృష్ణ పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలి


పురస్కారాలు అందజేస్తున్న రిటైర్డ్ ఎంఈఓ

చౌటుప్పల్ : ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలని రిటైర్డ్ ఎంఈఓ ఎస్.కృష్ణమూర్తి అన్నారు. జెడ్పీ ఉన్నత పాఠశాలలో 9,10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు 1978–79 పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో గురువారం విద్యా, వికాస పురస్కారాలతో పాటు నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.శివకుమార్, బడుగు రామస్వామి కళమ్మ ఫౌండేషన్ చైర్మన్ బడుగు శ్రీరాములు, కళ్లెం అంజిరెడ్డి, కర్నాటి సత్యనారాయణ, చింతల కరుణాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌కుమార్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

మోటకొండూర్ : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య అన్నారు.మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన బీఆర్ఎస్ మండలస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎగ్గిడి కృష్ణ, దూదిపాల రవీందర్‌రెడ్డి, ఎ.రామచంద్రారెడ్డి, బీస కృష్ణంరాజు, కొప్పుల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి : మాజీ ఎమ్మెల్యే

యాదగిరిగుట్ట : రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. పట్టణానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు ఆవుల సాయి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఫినిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆస్పత్రి, ఆరాధ్య బ్లడ్ సెంటర్ సహకారంతో బబ్బూరి హరిబాబు, ఆకుల గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన, ఉచిత కంటి శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కాటంరాజు, నాయకులు మారెడ్డి కొండల్‌రెడ్డి, మిట్ట వెంకటయ్య, గునగంటి బాబురావు, దేవపూజ అశోక్, పేరబోయిన సత్యనారాయణ, పల్లె ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.


రక్తదానం చేస్తున్న గొంగిడి సునీత

సంక్షిప్త సమాచారం

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయించాలి

మోత్కూరు : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయించాలని బీజేపీ మండల అధ్యక్షుడు గూడె మధుసూదన్ యాదవ్ అన్నారు. గురువారం మున్సిపల్ కేంద్రంలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు బాలనర్సయ్య, రాదారపు మల్లేషం, కొంపెల్లి గణేష్, నాయకులు పైళ్ల సతీష్, వేముల దశరథ, బండ నర్సింహ్మ, సుతారపు వెంకన్న, బత్తిని సతీష్, కక్కిరేని మల్లేష్, కడమంచి సైదులు, ఆంజనేయులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పాడి ఆవు మృతి

భువనగిరి : విద్యుదాఘాతంతో పాడి ఆవు మృతి చెందిన సంఘటన మండలంలోని కూనూరు గ్రామంలో గురువారం జరిగింది. వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బుషిగంపల ఉప్పలయ్యకు చెందిన పాడి ఆవు మేత మేస్తుండగా ప్రమాద వశాత్తు విద్యుత్ వైర్ తగలడంతో అక్కడిక్కడే మృతి చెందింది. ఆవు విలువ సుమారు రూ. 80వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

వలిగొండ : మండలంలోని టేకులసోమారం గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను గురువారం కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కసుబా శ్రీనివాస్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చేగూరి భిక్షపతి, మాజీ ఎంపీటీసీ రేఖల ప్రభాకర్ గౌడ్, చేగురి మల్లేష్, పాండు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలపై చర్య తీసుకోవాలి

మోత్కూరు : అనుమతులు లేకుండా టెక్నో కరిక్యులమ్ పేరుతో ప్రజలను మోసం చేస్తున్న మున్సిపల్ కేంద్రంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌పై చర్య తీసుకోవాలని విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల నరేష్ ఆరోపించారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. టెక్నో కరిక్యులమ్ పేరుతో పాఠశాల యాజమాన్యం బ్యానర్లు ఏర్పాటు చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఆయన వెంట విద్యార్థుల రాజకీయ పార్టీ మోత్కూరు మండల అధ్యక్షులు మల్లెబోయిన మహేష్, పట్టణ అధ్యక్షులు కోమటి అనిల్‌కుమార్, సాయి, అన్నెపు హరిబాబు, బాబా షరీఫ్, అన్నెపు రవి తదితరులున్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

ఆత్మకూరు(ఎం): ఈ నెల 27న హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద తెలంగాణ విద్యా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని డీటీఎఫ్ మండల కమిటీ కన్వీనర్ ఎస్. అశోక్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్‌రావు, అనంతరెడ్డి పాల్గొన్నారు.

సిబిల్ స్కోర్‌తో సంబంధం లేకుండా రుణాలు ఇవ్వాలని వినతి

చౌటుప్పల్ : సిబిల్ స్కోర్‌తో సంబంధం లేకుండా రుణాలు ఇవ్వాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పల్లె మధుకృష్ణ డిమాండ్ చేశారు. సిబిల్ స్కోర్‌తో సంబంధం లేకుండా రుణాలు ఇవ్వాలని కోరుతూ గురువారం ఆర్డీఓ కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాసకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎండీ ఖయ్యూం, యానాల రాజశేఖర్‌రెడ్డి, సూర్జిత్, శ్రీకాంత్, కుమారస్వామి, రాజు, శశి, పృథ్వీ, యాదయ్య పాల్గొన్నారు.